# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 364 పేజీలు - 6 శనివారం 23 నవంబర్ 2024


## పురుగుల మందు తాగి పత్తి రైతు ఆత్మహత్య

**తొలి అక్షరం/ఆసిఫాబాద్,నవంబర్22:** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పత్తి పంట దిగుబడి రాక.. ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జైనూర్ ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామానికి చెందిన రైతు దక్రే రాందాస్ తనకున్న రెండు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. పత్తి పంట సరిగ్గా పండక పోవడంతో మనస్థాపం చెంది గురువారం సాయంత్రం గ్రామ శివారులోని రోడ్డు పక్కన పురుగు మందు తాగి స్పృహ కోల్పోయి పడి ఉండడంతో అతని భార్య శకుంతలతో పాటు ఆమె మరిది దేవిదాస్ మరియు అల్లుడు కలసి రాందాస్‌ను వెంటనే ఉట్నూరు హాస్పిటల్‌కు తరలిం చారు. శుక్రవారం మృతుడి భార్య శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



- వాటిని మరింతగా పటిష్ఠం చేసుకోవాలి
- లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు
- రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్22:** భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ‘2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది‘ అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం..

వివరాలు 2లో



**-12,490 మందికి ఉపాది !**

## ఫార్మా కంపెనీల భారీ పెట్టుబడులు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్22:** దేశంలోని ప్రముఖ ఫార్మా కంపెనీలు హైదరాబాద్‌లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతోపాటు.. కాలుష్య రహిత గ్రీన్ ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు, టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది. ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి. గ్లాండ్ ఫార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్బన్స్ మాన్యుఫాక్చర్

వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

- అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది
- గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి
- మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు
- రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు
- మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ
- ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్
- మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు



2లో

## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు



2లో





2లో

## ములుగు జిల్లాలో ఇద్దరు ఇన్ ఫార్మర్ల దారుణ హత్య

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

**అధికారులతో కీలక సమావేశంలో నిర్వహించిన రంగనాథ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్22:** ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా ఈ ఏడాది జూలైలో ఏర్పడిందని.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్‌ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషనర్ రంగనాథ్ కీలక సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఈఎన్సీలు, ఇరిగేషన్ సీఈలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత శాఖ



అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు. ‘ఐఎండీ 1875లో

వివరాలు 2లో

## ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి

- లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్22:** ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభాపతి నిర్ణయం తీసుకోకపోతే సుప్రీంను ఆశ్రయిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. అనర్హత పిటిషన్ల విషయమై హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి నేతృత్వంలోని బెంచ్ తీర్పుపై ఆయన స్పందించారు. మొన్నటి వరకు సభాపతిని ఆదేశించే అధికారం కోర్టుకు లేదని వాదించారని కేటీఆర్ గుర్తు చేశారు. రీజనబుల్ పీరియడ్‌లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సీజే స్పష్టం చేశారని, రీజనబుల్ పీరియడ్ అంటే మూడు నెలలు అని మణిపుర్ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.



## సన్నాలకు 500 బోనస్ విడుదల



- రైతుల ఖాతల్లోకి నేరుగా జమ

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్22:** సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. శుక్రవారం పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది. ఈ వానాకాలం సీజన్?లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గతానికి భిన్నంగా దొడ్డు రకాల సాగు తగ్గి, సన్నాల సాగు పెరిగింది. సన్నాలకు సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో వీటి సాగు గతంతో పోలిస్తే ఏకంగా 61శాతం పెరిగింది. పోయినేడు వానాకాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 ?) ఉంటే.. ఈ సారి అది 40.44 లక్షల ఎకరాలకు పెరిగింది. గత ఏడాది వానాకాలంలో 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగైతే, ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. సాగు గణనీయంగా పెరగడంతో దిగు బడిలోనూ సన్న ధాన్యం రికార్డులు సృష్టిస్తోంది. ఈ యేడు సన్న వడ్ల దిగుబడి దాదాపు 93.33 లక్షల టన్నులు ఉంటుందని సర్కారు అంచనా వేసింది. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు ఏ మిల్లు చూసినా, ఏ కొనుగోలు సెంటర్ చూసినా సన్న వడ్ల రాసులే కనిపి స్తున్నాయి. సన్నవడ్ల కొనుగోలు కోసం ప్రభుత్వం 7,500 సెంట ర్లు ఏర్పాటు చేసింది సర్కార్. కనీస మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇస్తోంది ప్రభుత్వం. ఖాతాల్లో ధాన్యం సొమ్ముతో పాటు బోనస్ కూడా జమ అవుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ పలువురు రైతులకు సన్నాల బోనస్ మెస్సేజ్ లు వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందిన ఓ రైతు 46 క్వింటాళ్ల 800 గ్రాముల ధాన్యం విక్రయించగా.. 23,400 రూ.ల బోనస్ మొత్తం తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని ఆయన ఖాతాలో జమైనట్లు మెస్సేజ్ వచ్చింది. బాదావత్ నరేశ్, హోతియా తండా, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా నామూడెకరాల్లో పండిన వడ్లను పాలేరు ఐకేపీ సెంటర్ లో మూడు రోజుల కిందట కాంటా వేశారు. 59 క్వింటాళ్ల 20 కేజీలు అయ్యాయి. వాటికి సంబంధించిన డబ్బులు లక్షా 37 వేల 344 రూపాయలు వచ్చాయి. కనీస మద్దతు ధర 2,320 చొప్పున కొనుగోలు చేశారు. ఈ డబ్బులను నా ఖాతాలో ప్రభుత్వం వేసింది. వడ్లకు సంబంధించిన బోనస్ కూడా నిన్న సాయంత్ర మా ఖాతాల్లో వేసింది. నాకు 29,600 బోనస్ సొమ్ము వచ్చాయి.

## 2024 ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును రాష్ట్రం అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి హర్షం...




**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్22:** 2024 సంవత్సరానికి ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును తెలంగాణ రాష్ట్రం అందుకోవడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి అధికారులను అభినందించారు. మత్స్య పరిశ్రమల అభివృద్ధికి, చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా అందించే అవార్డు తెలంగాణ రాష్ట్రానికి దక్కింది.కేంద్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా జాతీయ అవార్డును తెలంగాణ అధికారులు అందుకున్నారు. మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఆ శాఖ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక ఆల సచివాలయంలో సీఎం కి అవార్డును అందించారు. తెలంగాణ మత్స్య శాఖ దేశంలోనే అగ్రగామిగా నిలవడంపై ఈ సందర్భంగా సీఎం వారిని అభినందించారు.

## చురుకుగా తెలంగాన తల్లి విగ్రహ ఏర్పాటు పనులు

- పరిశీలించిన సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్22:** సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు చురకుగా సాగుఉతన్నాయి. డిసెంబర్ 9న విగ్రహ ఏర్పాటు కు ప్రభుత్వం చురుకుగా సన్నా హాలు చేస్తోంది. పనులు జరుగుతున్న తీరును పరిశీలిం చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలి ంచారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## ఫార్మా కంపెనీల భారీ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

యూనిట్లను స్థాపించనుంది.డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది.హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది.మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్‌రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఇడి వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సిఇఒ శ్రీనివాస్, ఎంఎస్ ల్యాబ్స్ సిఎండి ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండి బి.వంశీకృష్ణ పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడింది. హైడ్రా జీహెచ్ఎంసీలో భాగం కాదు. ఇది వరకు ఈవీడీఎం పేరుతో జీహెచ్ఎంసీలో భాగంగా ఉండేది.. అప్పుడు ఐఏఎస్‌లు, కమిషనర్లు ఉండేవారు. ఇప్పుడు సెపరేట్ వింగ్‌గా ఏర్పడింది. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉంది.దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారు. కేవలం జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి.. వాటికోసం హైడ్రా పనిచేస్తుంది. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు.. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది..ఇప్పుడు కనెక్టివిటీ లేదు. నాలాలు కూడా సరిగా లేవు. గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతాయి..దివి సీమ ఉప్పెన వచ్చినప్పుడు 10వేల మంది చనిపోయారు. పేదరికం వల్ల చాలామంది ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు.'ఐఎండీ వల్ల ముందే ఊహించగలుగుతున్నారు.. డిజాస్టర్స్‌లో కూడా మార్పులు వస్తున్నాయి..దేశంలో అర్బనైజేషన్ పెరుగుతుంది.తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉంది. సిటీ ట్రాఫిక్ అడిషినల్ సీపీగా కూడా ఉన్నాను. 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుంది. మెట్రో సిటీలలో వాతావరణ మార్పులు ఎక్కువగా ఉన్నాయి. క్లౌడ్ బరస్ట్ కూడా పెరుగుతున్నాయి. నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి.. వర్షం పడినప్పుడు వరద నీరు ఇంకడానికి చాలా సమయం పడుతుంది. సాయంత్రం 4, 5 గంటలకు వర్షం పడితే భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.. ఆ నీరు ఇంకడానికి మార్గాలు లేవు.. సిటీలో 150 వాటర్ లాగింగ్స్ ఉన్నాయి. హైడ్రా, ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. అర్బన్ డిజాస్టర్స్ కో సంబంధించి ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. నేను మెకానికల్ ఇంజనీర్‌ని, అయినా వీటి గురించి తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. ప్రజలు వెదర్ అలర్ట్స్‌ని సీరియస్‌గా తీసుకునేలా హైడ్రా పని చేస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

# ములుగు జిల్లాలో ఇద్దరు ఇన్ ఫార్మర్ల దారుణ హత్య

**తొలి అక్షరం/ములుగు జిల్లా: నవంబర్22:** తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం తర్వాత మావోయిస్టులు బీభత్సం సృష్టించారు. పోలీస్ ఇన్ ఫార్మర్స్ నెపంతో ఓ ప్రభుత్వ ఉద్యోగస్తుడి తో సహా ఇద్దరిని హతమార్చారు. శుక్రవారం రోజున తెల్లవారుజామున వారి ఇళ్ల వద్ద నరికి చంపి పోలీసులకు సవాల్ విసిరారు.ఈ జంట హత్యలు ములుగు జిల్లా వాజేడు మండలం జంగాలపల్లిలో జరిగాయి. తెల్లవారుజామున ఎటాక్ చేసిన మావోయిస్టులు ఇరువురిని హతమార్చారు. మృతులు ఈక అర్జున్,ఈక రమేష్ అనే ఆదివాసీలుగా గుర్తించారు.మృతుడు ఈక రమేష్ ప్రభుత్వ ఉద్యోగి గ్రామ పంచాయతీ సెక్రటరిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. వీరిని నరికి చింపిన మావోయిస్టులు సంఘటన స్థలంలో రెండు లేఖలు వదిలి వెళ్లారు. ఈ లేఖలు వెంకటాపురం వాజేడు ఏరియా కార్యదర్శి శాంత పేరుతో ఉన్నాయి. మృతుడు రమేష్ పేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రభుత్వ



ఉద్యోగం చేస్తూ పోలీస్ ఇన్ఫార్మర్ గా మారడని పక్కనే ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కూడా మావోయిస్టుల కదలికలు పసిగట్టి పోలీసులకు సమాచారం ఇచ్చే వాడని లేఖలో ఆరోపించారు.SIB డైరెక్షన్ మేరకు ఛత్తీస్‌ఘడ్ తెలంగాణా సరిహద్దులోని లంకపల్లి, జన్నప్ప,ఊట్ల,శ్యామల దొడ్డి, వాయిపేట గ్రామాల్లో స్నేహితులను ఏర్పాటు చేసుకొని మావోయిస్టుల సమాచారం సేకరిస్తున్నాడని



లేఖ లో పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన పలు ఘాతుకాలకు పంచాయితీ కార్యదర్శి రమేష్ కారణమని లేఖలో పేర్కొన్నారు. వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఈక అర్జున్ చేపలవేట పేరుతో అడవికి వచ్చి మావోయిస్టుల డెన్నులను పసిగట్టి పోలీసులకు సమాచారం అందిస్తున్నాడని ఆరోపించారు. వీరిద్దరూ పద్ధతి మార్చుకోక పోవడంతో హతమార్చమని లేఖలో పేర్కొన్నారు..

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

(మొదటి పేజీ తరువాయి)

పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగింది.

# రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

- అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది
- గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి
- మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు
- రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు
- మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ
- ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్
- మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్22:** హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం.. అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటు అయిపోయిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రూ. 15000 రైతుబంధు ఇస్తామని చెప్పి ఉన్న రూ. 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం వంటివి చేస్తున్నాడు. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట. రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. అదానీ నుండి రూ. 100 కోట్ల చెక్కు తీసుకున్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కేసీఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా? అవినీతి ఆరోపణలతో అమెరికాలో అదానీని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి అదానీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. కళ్యాణ లక్ష్మి ఎన్నికల్లో హామీ ఇవ్వకుండా అమలు చేసి చూపించాడు కేసీఆర్. లక్ష రూపాయలు ఆడబిడ్డ పెళ్లికి అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గత 11 నెలల్లో తెలంగాణలో 6 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడింది. బస్సు తప్ప అంత తుస్సే. బస్సు సర్వీసులు తగ్గించి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు



పేర్కొన్నారు.రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. మిర్చి రైతు లను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్22:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవే సింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది



## రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్22:** రైతుల పంటలు పండించే భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తుంది. గిరిజనుల భూములు వారికే ప్రభుత్వం అప్పగించి ఫార్మాసిటీని జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాకేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. లగచర్ల ఫార్మాసిటీని ఫోర్త్ సిటీగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రూ.2 లక్షల పైన పంట రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని, వీటిపై ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని పార్టీ క్యాడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం చేసిందని, మరో నాలుగేండ్లలో ఏమి చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ వందేళ్ల ఉత్సవాలను రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో గడప మల్లేశ్, దయానంద్,జనార్దన్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనలో నకిలీ విత్తనాలైతే చట్ట ప్రకారం చర్యలు

**- మరిపెడ ఏడిఏ విజయ చందర్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్22:** జైశ్రీరామ్ గోల్డ్ విత్తనాల పరిశోధనలో నకిలీ విత్తనాలైతే విత్తన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని వ్యవసాయ శాఖ మరిపెడ ఏడిఏ విజయ చందర్ హెచ్చరించారు.శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో జైశ్రీరామ్ గోల్డ్ విత్తనాలతో నష్టపోయిన రైతుల పంట పొలాలను మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా వ్యవసాయ ఏడిఏ విజయ్ చందర్ మాట్లాడుతూ రైతులకు మేలు జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్,మిర్యాల విష్ణు తదితరులు ఉన్నారు.


## జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శిగా యుగేందర్ మాదిగ నియామకం



**తొలి అక్షరం/కేసముద్రం నవంబర్ 22:** మహబూబాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శిగా కేసముద్రం స్టేషన్ కు చెందిన యోగేందర్ నియమితులు అయ్యారు.ఎమ్మెస్ పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ,వేల్పుల సూరన్న కాపు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుపెల్లి అనిల్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బిర్రు యుగేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శి బాధ్యత అప్పగించిన జాతీయ నాయకులకు, రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 24న ప్రథమ వార్షికోత్సవం విజయవంతం చేయండి

**- స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస రెడ్డి**



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 22:** తెలంగాణ మాజీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సిబ్బంది సంక్షేమ సంఘం (సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్-ఎస్బీ, అస్సాం రైఫిల్స్) ప్రథమ వార్షికోత్సవం విజయవంతం చేయాలని స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస రెడ్డి తెలిపారు అనంతరం తొలి అక్షరముతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 24న బాగ్ లింగంపల్లిలోని సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎంసలహాదారుడు వెంనరేందర్ రెడ్డి పాల్గొంటారని అన్నారు. రాష్ట్రంలో నివసిస్తున్న మాజీపారా మిలటరీ సభ్యులందరూ పాల్గొనివిజయవంతం చేయాలని కోరారు.

## దూలం శ్రీనివాసును పరామర్శించిన జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ)22:** ఇటీవల రోడ్డు ప్రమా దంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఐజేయు జాతీయకౌన్సిల్ సభ్యులు దూ లం శ్రీని వాస్ తొర్రూరులో పరామర్శించిన టియుడబ్ల్యూ జే(ఐ జేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గందసిరి రవి, జిల్లాకోశాధికారి వెంకటరమణ..

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంన్ని ప్రారంభించిన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, రావుల హరీష్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టిపిసిసి సభ్యులుసొంటిరెడ్డి రంజిత్ రెడ్డి , నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మైత్రి మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో పెద్ద కొర్పోల్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు,నెక్కొండ ఏవో నాగరాజు, ఏటీఎం శ్రీనివాస్ పెద్దకొర్పోల్ ఎంపీటీసీ కర్ర సుకన్య - చెన్నారెడ్డి , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాదావత్ భీమన్న, సీనియర్ నాయకుడు బొడ్డు పల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, పడాల రవి, జమడ్ల రాములు, కోరే యాదగిరి, బొడ్డు పల్లి రాజేందర్,రాజు,మహిళా సంఘం అధ్యక్షురాలు, సిఎలు, మాహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను రద్దు పరచాలి..

- **26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి..**
- **రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న...**



**తొలి అక్షరం/నెల్లికుదురు, నవంబర్ 22:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను రద్దు పరచాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకుల పిలుపు శు క్ర వారం నెల్లికుదురు మండలంలో స్థానిక విశ్రాంతి భవనంలోసిపిఎం మండల కార్యదర్శి ఇసం పెల్లి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఈనెల 26న మహబూబాబాద్ లో స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారి ర్యాలీ గా జరుగుతున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను రద్దు పరచాలని కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రజావ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేయాలని కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. రోజురోజుకు ధరలు పెంచుతూ కార్పొరేట్ వ్యవస్థ అభివృద్ధి పరుస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బిజెపి మతోన్మాద విధానాన్ని మతకలహాలు రెచ్చగొడుతూ రోజు రోజుకు ప్రజలను ఆర్థిక సామాజికంగా నగదుకుతూ పరిపాలిస్తుందని అన్నారు.26వ తేదీన ఢిల్లీ నడిబొడ్డున జరిగే రైతుల ధర్నాకు సంఘీభావంగా మహబుబాబాదు జిల్లా వ్యాప్తంగా రైతులు కార్మికులు కర్షకులు మేధావులు సామాజిక వర్గాలు అందరూ కూడా అధిక సంఖ్యలో కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆలకుంట్ల సాయిలు. జిల్లా రైతు సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ రేసనపల్లి నవీన్ చిర్ర సత్యనారాయణ బిక్షపతి ఇరుగు అనీలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై సమీక్ష



**తొలి అక్షరం/మహబూబాబాద్ నవంబర్ 22:** కలెక్టరేట్ ప్రధానమందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దర్లు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి,తో కలిసి ధాన్యం కొనుగోల్ల పై సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఎంతమంది రైతులకు డబ్బులు పేమెంట్ చేశారు, అని వివరాలు అడిగి తెలుసుకున్నారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కేంద్రాలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత ధాన్యం తీసుకోవాలని, కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, గన్ని సంచులు, ఎలక్ట్రానిక్ మిషన్లు, టార్పలిన్స్, కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, లారీలను, హామలిలాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు,ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నాయని, అంచనా వేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,రైతులకు ఎలాంటి సందేహాలు ఉంటే ధాన్యం కొనుగోలు ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్. 7995050789 సంప్రదించాలని సూచించారు, ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డివోలు గణేష్, కృష్ణవేణి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, కేంద్రాల ప్రత్యేక అధికారులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.



## నూతన ఉపాధ్యాయుల వేతన చెల్లింపులో అవరోధాలను తొలగించండి

- **టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి**



**తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్22:** నూతన ఉపాధ్యాయులకు వేతనాల చెల్లింపులలో ప్రాన్ కేటాయింపులు ఆలస్యం చేయకుండా అవరోధాలను తొలగించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మరిపెడ ఎస్టిఓ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో డిఎస్సీ ద్వారా నియమితులైన నూతన ఉపాధ్యాయులకు మరిపెడ ఎస్టిఓ ద్వారా ప్రాన్ ఆలస్యం అవుతుందని వేతనాల చెల్లింపుల అవరోధాలను తొలగించాలని ఆయన కోరారు.నూతన ఉపాధ్యాయుల ఆర్థిక ఇబ్బందులను ఆలోచించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ వేణుగోపాల్,మండల ప్రధాన కార్యదర్శి యనమల శ్రీనివాస్,దంతాలపల్లి ప్రధాన కార్యదర్శి చింతల సురేష్,కొంపల్లి రామయ్య,బూర్గుల యాకన్న తదితరులు ఉన్నారు.


## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంపై జారీ చేసిన ఉత్తర్వులపై ప్రధాన ఎన్నికల అధికారికి వినతి

- **ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలీపాక వెంకటస్వామి**



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 22:** వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా హైదరాబాదులో బి, ఆర్, కే భవన్ లో వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యాయ నియోజకవర్గ ప్రధాన ఎన్నికల అధికారిని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలీపాక వెంకటస్వామి కలిసి ప్రచారంలో ఇటీవల జారీ చేసిన ఆదేశాలపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ వినతి పత్రం సమర్పించారు.ఉపాధ్యాయేతరులు మాత్రం పాఠశాల విరామ సమయాల్లో ప్రచారం చేసుకోవచ్చుని,ప్రచారం లో తరగతులు ఇబ్బంది కలగకుండా చూడాలని, ఎన్నికల అధికారి సూచించారని తెలిపారు. అలాగే ఇటీవల భారీగా తిరస్కరించబడిన ఓట్లల్లో ప్రైవేటు ఉద్యోగ ఆధ్యాపకుల ఓటర్లను క్షేత్రస్థాయిలో సరిగ్గా పరిశీలన జరగకముందే ఆ దరఖాస్తులను అకారణంగా ఎక్కువ మొత్తంలో తిరస్కరించడంపై ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. దీనికి సూచనగా ఎన్నికల అధికారి దీనికి సరైన ఆదేశాలు జారీ చేస్తామన్నారని, ఎన్నికల అభ్యర్థి ప్రొఫెసర్ డాక్టర్ వెంకటస్వామి తెలిపారు.

## గణపురం మండల అభివృద్ధిపై స్పందించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి



**తొలి అక్షరం/గణపురం:** నవంబర్ 11వ తేదీన నీతి అయోగ్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మీద రివ్యూ మీటింగ్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు గణపురం మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ ఇచ్చినటువంటి వినతి పత్రం పైన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, ఓపెన్ కాస్ట్ 3 (OC3) గణపురం మండలంలో ఉన్న సైతం ఇతర ప్రాంత వారిని పనిలోకి తీసుకోవడం వలన గణపురం మండల యువత నిరుద్యోగులుగా మారుతున్నారు అలాగే జెన్కో మరియు ఓసి త్రీ బాంబ్ బ్లాస్ట్ ల వలన ఏర్పడుతున్న కాలుష్యం మరియు ఇల్లు బీట్లు పెరగడం జరుగుతుంది కాబట్టి గణపురం మండలాన్ని ప్రభావిత ప్రాంతంగా గుర్తించాలని ఈ సంస్థల నుంచి వచ్చే CSR నిధులను గణపురం మండల అభివృద్ధికి మాత్రమే కేటాయించాలని చెప్పడం జరిగింది. కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాసినటువంటి లేఖను భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకి మర్యాదపూర్వకంగా కలిసి ఇవ్వడం జరిగింది తప్పకుండా గణపురం మండల అభివృద్ధికి తోడ్పడుతానని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. బిజెపి రాష్ట్ర నాయకులు జన్నే మొగిలి, బీజేవైఎం కళాశలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బీజేపీ దళిత మోర్చ కన్వీనర్ దుప్పటి భద్రయ్య, బీజేవైఎం మండల నాయకులు చేలుమల్ల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

**తొలి అక్షరం/మహబూబాబాద్ నవంబర్ 22:** జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు అధ్యక్షతన ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, వాటర్, శానిటేషన్, సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వాటర్ శానిటేషన్ మిషన్ సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల వినియోగించుకోవాలని, ప్రతి గ్రామపంచాయతీ నుండి మరుగుదొడ్ల నిర్వహణలో ఉన్న ఉత్తమ టాయిలెట్స్ ను గుర్తించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను డిసెంబర్ 10 వరకు పూర్తి చేయాలని సూచించారు,ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మరుగుదొడ్లను వినియోగించుకోవాలని, మన మరుగుదొడ్లు- మన ఆత్మగౌరవం అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు,ఈ సందర్భంగా గ్రామస్థాయిలో ఉత్తమ సానిటేషన్ వర్కర్లను గుర్తించి సన్మానించడం జరిగింది.నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి అనుమతి పత్రాలను మంజూరు చేయడం జరిగింది. అనంతరం మరుగుదొడ్ల నిర్వహణ పరిశుభ్రత పై ప్రత్యేక వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు, ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఆర్ డి ఓ, ఎస్బిఎం కన్సల్టెంట్ శ్రావణ్, రవికుమార్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కమిషన్ చర్చా వేదికలు నిర్వహిస్తాం

- రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి





**తొలి అక్షరం/గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యావ్యవస్థలు బలోపేతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా కమిషన్ చర్చా వేదికలు నిర్వహిస్తామని రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర విద్యా విధానంపై ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర వర్గాల ప్రజలతో చర్చా, సూచనలు, సలహాల స్వీకరణ. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ పదవీ బాధ్యతలు చేపట్టి రెండు నెలల నెలలు అయిందని, ఇప్పటి వరకు దాదాపు 70 సమావేశాలు నిర్వహించామని తెలిపారు. టీచర్స్, లెక్చరర్స్, యూనివర్సిటీ ఫ్యాకల్టీలతో పాటు క్షేత్రస్థాయిలో పర్యటనలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనల్లో ప్రభుత్వ పాఠశాలలో పాటు కేంద్రీయ విద్యాలయాలు, యూనివర్సిటీలు, కార్పొరేట్ స్కూల్స్, కాలేజెస్ పర్యతుస్తున్న ట్లు తెలిపారు. పర్యటనల ముఖ్య ఉద్దేశం ఈ రోజు విద్యా పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, గత పాలకులు చేసినటువంటి అరాచకాలు వలన విద్యా వ్యవస్థ దెబ్బతిందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలు విద్యా విధానం నాశనమైందని తెలిపారు. దేశంలో ప్రతి రెండు మూడు సంవత్సరాలకు చేసే సర్వేలలో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మొత్తం మొత్తం పరిశీలించగా మన రాష్ట్రం యొక్క ర్యాంకు విద్యా విధానంలో 32 స్థానంలో ఉందని తెలిపారు. దాన్ని బట్టి మన విద్యా వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిన క్రమంలో భాగంగా ఏ విధంగా విధాన పరమైన నిర్ణయాలు చేస్తే బాగుంటుంది, విధానాలు అమలు చేయాలో క్షేత్రస్థాయిలో పర్యటించి విధివిధానాలు రూపొందించాలని విద్యా కమిషన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. కమిషన్ చాలా సీరియస్ గా స్టడీ చేస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థ యొక్క పనితీరును పక్క రాష్ట్రాలు, విదేశాల్లో కూడా పర్యటిస్తూ అధ్యయనం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేరళ, ఢిల్లీ, తమిళనాడు వంటి రాష్ట్రాలలో పర్యటిస్తూ విద్యను ఏ విధంగా బలోపేతం చేస్తే బాగుంటుందని సీరియస్ గా స్టడీ చేసి ప్రభుత్వానికి ఒక పాలసీ అందజేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ విధంగా చర్చా వేదిక నిర్వహించడం వల్ల మీ యొక్క సలహాలు, సూచనలు అభిప్రాయాలను కూడా పరిగమణలోకి తీసుకొని ఒక మంచి విద్యా పాలసీ రూపకల్పంలో మీరందరూ భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఫీడ్ బ్యాక్ లో మీరిచ్చిన సలహాలు సూచనలు విద్యావ్యవస్థ ఆయుధాలను పేర్కొన్నారు. మన రాష్ట్రంలో గద్వాల జిల్లా చాలా వెనుకబడి ఉందని, అందుకనే అక్కడ నుండే ఈ చర్చా వేదికలు ప్రారంభించామని, తరువాత స్థానాల్లో భూపాలపల్లి, ములుగు జిల్లాలు అత్యంత వెనుకబడి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అందుకనే వెనుకబడిన ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలలో ఇలాంటి చర్చా వేదిక నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడ మీరు మాట్లాడొచ్చో మాట్లాడకూడదు అని కాదని ఒక మంచి పాలసీ రూపకల్పనలో. మీరు భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వపరంగా మీరు ఎంప్లాయిస్ అయినా పర్వాలేదు, ప్రభుత్వ టీచర్స్ అయినా పర్వాలేదు సలహాలు సూచనలు అందజేయాలని సూచించారు. నాణ్యమైన విద్యా విధానం అమలుకు మీరిచ్చే సలహాలు సూచనలు చాలా అమూల్యమైన వని తెలిపారు. ఇలాంటి చర్చా వేడుకలు నిర్వహణ వల్ల మంచి మంచి ఐడియాలు వస్తాయని తద్వారా ఒక మంచి పాలసీ రూపకల్పనకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చర్చ కొచ్చిన ప్రతి అంశాన్ని నమోదు చేసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర మీ తరపున మాట్లాడేందుకు మాకు అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. మీ యొక్క అందరి, సలహాలు సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు ఇదొక అవకాశమని వచ్చునందుకు ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోవిద్యావ్యవస్థలో ప్రీ ప్రైమరీ విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య బోధన, నైపుణ్య మైన శిక్షణ, ఉపాధి కల్పన కోసం అందరికీ జీవితకాల అభ్యాసనాన్ని ప్రోత్సహించి విద్యలో నూతన సంస్కరణలు తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయులకు అధ్యాపకులకు, మండల విద్యాశాఖ అధికారులకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు, విద్యార్థులకు స్వాగతం పలికారు. జిల్లాలో మొత్తం పాఠశాలలు 541 మొత్తం విద్యార్థులు 46862 దీనిలో ప్రభుత్వ పాఠశాలలు(ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్) 432, కేజీబీవీలు 11, మోడల్ స్కూల్స్ 6 యుఆర్ఎస్ 1 ఉన్నాయని, ఈ మొత్తం 450 పాఠశాలలో 19500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఇతర ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు 23 ఉన్నాయని, అందులో జ్యోతిబాపూలే పాఠశాలలు 5, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు 2, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు 2, ఆశ్రమ స్కూల్స్ 7, టీ డబ్ల్యూ పిఎస్ 6, మైనారిటీ గురుకులం 1 ఉన్నాయని వీటిలో 5689 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యంలో నడిచే టువంటి పాఠశాలలు 68 ఉన్నాయని వీటిలో 20955 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ 432 పాఠశాలలు 1829 పోస్టులు మంజూరయ్యాయని అందులో 1606 మంది ఉపాధ్యాయులు పనిచేయుచున్నారని, 223 ఖాళీలు ఉన్నాయని వివరించారు. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఈ సంవత్సరం ఉచిత పాఠ్య పుస్తకాలు మరియురెండు జతల ఉచిత యూనిఫామ్ లను అందించడం జరిగిందని. పేర్కొన్నారు. కమిటీ సభ్యులు జ్యోత్స్నా రెడ్డి మాట్లాడుతూ చర్చ కు వచ్చిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని, మంచి సలహాలు, సూచనలు ఇచ్చారని అభినందించారు. వెంకటేష్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ దెబ్బతిన్నదని తెలిపారు. నిర్వీర్యమైన వ్యవస్థను బాగు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానం, ప్రత్యేక దృష్టి తో సమూల మార్పు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేసిన కమిషన్ ప్రతి నిత్యం సంస్థలతో, అనుభజ్ఞులతో సమాలోచనలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. ఎస్సి, ఎస్టీ, బిసి మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వల్ల ఇతర వర్గాల్లో తత్సంబందాలు ఉండటం లేదని ఆ కోణంలోనే ఆలోచన చేసి సమీకృత పాఠశాలలు నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమీకృత పాఠశాలల్లోఅన్ని వర్గాల విద్యార్థులకు అవకాశం కల్పించి విద్యాబుద్ధులు కల్పనకు 28 పాఠశాలలు నిర్మాణానికి అంకురార్పణ జరిగినట్లు తెలిపారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నాలెడ్జ్ ఈజ్ పవర్ అని, రాష్ట్రంలో నాణ్యమైన విద్యా విధానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.- చర్చా వేదికలో ప్రత్యేక ఆకర్షణగా మహాదేవపూర్ జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయి ప్రదీప్తిక, అన్విత మహదేవపూర్ జడ్పి ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు సాయి ప్రదీప్తిక, అన్విత నేత్రావదానం వీక్షించిన చైర్మన్, జిల్లా కలెక్టర్, కమిటీ సభ్యులు అభినందించారు. హాజరైన ఉపాధ్యాయులు, తలకి తల్లితండ్రులు, వక్తలు మాట్లాడుతూ రవాణా సౌకర్యాలు, మౌలిక సదుపాయాల లేమి వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థుల తల్లితండ్రులు ఆసక్తి చూపడం లేదని తెలిపారు. రీడింగ్ రూములు ఏర్పాటు, డ్రిల్ పిరిడ్, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తులచే విద్యార్థులకు మోటివేష్ న్ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఐఐటి, జే ఈఈ, మెడిసిన్ వంటి ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు మెటీరియల్ అందించాలని సూచించారు. వైకల్యం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక సిబ్బంది నియామకాలు చేపట్టాలని, అలాంటి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించాలని తెలిపారు. కంప్యూటర్, సైన్స్ ల్యాబ్స్ సౌకర్యాలు ఉండాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం అల్పాహారాన్ని ఇవ్వాలని, ఇంటర్ లో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో స్కిల్స్ వెలికి తీసేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అపుడే ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేట్ పాఠశాలలుకు ధీటుగా ఫలితాలు సాధిస్తాయని పేర్కొన్నారు. ఈ చర్చా వేదికలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డిపిఆర్వో శ్రీనివాస్, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు సునీత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోళ్ల ఎల్లయ్య కుమార్తె సారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పిసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి. బొమ్మెర బోయిన రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ మాదాటి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మందుల కవిరాజ్,బోల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ పాన్ షాప్‌ను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో రైల్వే స్టేషన్ ఎదురుగా కాంపెల్లి స్వామి , నూతనంగా ఏర్పాటు చేసుకున్న రాయల్ పాన్ షాప్ ని ప్రారంభించడం జరిగింది. నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు ఈ కార్యక్రమంలో కనకం రాజేందర్, రావుల భాస్కర్ రెడ్డి, మట్టే యాదగిరి, యాసరపు రాధ, ఇటికాల సంజీవయ్య, అంబాల బిక్షపతి, రామగిరి గణేష్, యాసరపు యాకయ్య, కాంపెల్లి కరుణ, యాసరపు కిరణ్ కుమార్, రామగిరి సరిత, యాసరపు అరుణ్, యసరపు తరుణ్, అంబాల రోహిత్, వనం చంటి, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల్లో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు





**తొలి అక్షరం/పాపన్నపేట నవంబర్ 22:** గిరిజనుల దసరా ఉత్సవాల్లో భాగంగా పాపన్నపేట మండలం లోని మొదల కుంట తండాకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. మొదల కుంట తండాలోని ఆలయంలో జగదాంబ మాత ను,సేవా లాల్ మహారాజ్ ను దర్శించుకున్నారు. అనంతరం శంకర్ నాయక్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,గోవింద్ నాయక్,ఆకుల శ్రీనివాస్,శ్రీకాంత్ అప్ప,గౌస్,నరేందర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,గణేష్, లక్ష్మణ్, విట్టల్,ఆబేద్ హుస్సేన్,గిరిజన సోదరులు ఉన్నారు.



## సామాజిక సోషల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత ఇందిరా




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్22:** ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సంఘ సేవకురాలు, రొమాంటిక్ సింగర్,ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా.ఎన్.ఇందిరకు వారి సామాజిక సోషల్ ఎక్సలెన్స్ అవార్డును మా ఈసీ మెంబర్ మాణిక్ రావు,అసిస్టెంట్ లేబర్ కమీషనర్ గంగాధర్, ఐఎన్టి యూసీ రాష్ట్ర కార్యదర్శి నాగన్న, సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పీ.వీ.పీ అంజనీ కుమారి యాంకర్ రజినీ లీజు తదితరులు అందజేశారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),నవంబర్22:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకల్లో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా మహిళా,శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య లు ప్రారంభించారు.



# ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ్య సేవకుల వేతనాలు ఎప్పుడో..?

- మూడు నెలలుగా అందని వేతనాలు
- అమ్మ ఆదర్శ కమిటీలో జమకాని గ్రాంట్
- పారిశుద్ధ్య సేవకులలో తీవ్ర అసంతృప్తి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్22:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ యాజమాన్యాల కింద నడుస్తున్న పాఠశాలలో గతంలో చాలాచోట్ల పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసే పారిశుధ్య సేవకులు లేకపోవడంతో ఉపాధ్యాయులు విద్యార్థుల సహకారంతో పాఠశాలలను శుభ్రం చేసే క్రమంలో అనేక సమస్యలు ఏర్పడుతున్న క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం ఇలాంటి సందర్భాల్లో ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత నీటి సౌకర్యం చెట్ల పెంపకం పారిశుద్ధ్య పనులకు గాను పారిశుద్ధ్య సేవకులను నియమిస్తున్నట్లు చెప్పడమే గాక ఆచరణాత్మకంగా ఆగస్టు మాసం నుండి పారిశుధ్య సేవకులను నియమించుకునే బాధ్యతను పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పజెప్పడంతో ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య సేవకులు పనిచేస్తున్నారు ఈ క్రమంలో ప్రభుత్వం పారిశుద్ధ్య సేవకులకు విద్యార్థుల సంఖ్య కనుగుణంగా వేతనాన్ని నిర్ణయించడం జరిగింది ఈ వేతనము పాఠశాల ఆదర్శ కమిటీల ద్వారాస్కూల్ ఫెసిలిటీ మెయింటెనెన్స్ గ్రాంట్ ను పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా విడుదల చేయవలసి ఉండగా ఇప్పటివరకు పాఠశాల సేవకులకు వేతనాలు రాకపోవడంతో ఈ విషయమై అనిశ్చిత పరిస్థితి నెలకొని ఉంది.గతంలో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అవసరాల దృష్ట్యా పాఠశాల పారిశుద్ధ్య పనులకు పాఠశాల ఆవరణను శుభ్రపరిచేందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారంతో గత కొన్నాళ్లుగా స్వచ్ఛందంగా ఎంతో కొంత సొంత డబ్బును సమకూర్చి సదరు పాఠశాలను పరిశుభ్రపరిచే పాశుద్ధ సేవకులకు ఇచ్చేవారు.ఇలాంటి సందర్భాల్లో కూడా అనేక సవాలు ఎదుర్కోవడంతో పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఇలాంటి పరిస్థితికి స్వస్తి చెప్పడంతో గ్రామీణ పట్టణ ప్రభుత్వ పాఠశాల పారిశుధ్య సేవకు లేకపోవడంతో తరచుగా పాఠశాల ఆవరణ కొంతమేర అపరిశుభ్రంగా గోచరించేది.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులే చీపుర్లు చేతపట్టి పాఠశాల ఆవరణ శుభ్రపరిచే స్థాయి రావడంతో ఇలాంటి పరిస్థితులకు చెక్ పెట్టే విధంగా ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల పరిశుభ్రత తదితర పాఠశాల సేవ కొరకు ప్రస్తుత ప్రభుత్వం ఉత్తర నెంబరు 1)జిఓ ఎంఎస్ నెమ్.21, స్కూల్ ఈడిఎన్ ( ప్రోగ్రామ్-1) డిఈపిటి. డిటి.30.07.2024, 2. ఎస్పిడి, ఎస్ఎస్ఎల్ఆర్ నేమ్ .2751/SS/సిడబ్ల్యు /2024, డిటి: 02.08.2024 ను విడుదల చేసింది.అయితే విద్యార్థుల సంఖ్య సంఖ్య ఆధారంగా ఈ ఏడాది ఆగస్టు నెల నుండి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సేవకులకు రావలసిన వేతనాలు ఇంతవరకు రాకపోవడంతో వేతనాల కొరకై పారిశుద్ధ్య సేవకులు ఎదురు చూస్తున్నాడం గమనార్హం.**వేతనాలపై పారిశుద్ధ్య సేవకులలో ఆందోళన: పాఠశాల ఆవరణ పరిశుభ్రత బాధ్యత సంబంధిత పాఠశాల అమా ఆదర్శ కమిటీలు** ప్రధానోపాధ్యాయులకు సంయుక్తంగా సంబంధిత అధికారులు అప్పజెప్పడంతో ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ సేవకులు తమ విధులను కొనసాగిస్తున్నారు పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణ మొక్కల పెంపకం నీటి సౌకర్యము లాంటి పనులు గత మూడు నెలల నుండి పాశుద్ధ్య సేవకులచే కొనసాగుతున్నప్పటికీ ఇంతవరకు వారికి రావలసిన వేతనాలు రాకపోవడంతో ఈ విషయమై సంబంధిత అధికారుల నుండి కమిటీలకు ప్రధానోపాధ్యాయులకు అధికారుల నుండి స్పష్టమైన పూర్తి సమాచారం లేకపోవడంతో వేతనాలు ఎప్పుడు వస్తాయోనని పారిశుద్ధ్యం సేవకులు ఎదురుచూస్తున్నారు.ఏదేమనప్పటికీ విషయమై ప్రభుత్వం సంబంధిత అధికారులు ఇప్పటికైనా పరిశీలించి గత మూడు నెలల నుండి రావాల్సిన బకాయిలను చెల్లించే విధంగా అధికారులు చర్యలు చేపడతారనే ఆశాభావాన్ని ప్రభుత్వ పాఠశాల పారిశుద్ధ్య సేవకులు వ్యక్తం చేస్తుండటం గమనార్హం.



# డఫోడిల్స్ పాఠశాలలో ఎన్‌సీసీ దినోత్సవ వారోత్సవాలు

- దేశ సేవకు ఎన్‌సీసీ అనేది ఒక చక్కని వేదిక
- డఫోడిల్స్ (సిబిఎస్సి) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్22:** దేశ సేవకు ఎన్‌సీసీ అనేది ఒక చక్కని వేదిక అని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్,కేర్ టెకర్ వెంకటరత్నం ఆధ్వర్యంలో ఎన్‌సీసీ దినోత్సవ వారోత్సవాలు ఘనగాం నిర్వాహంచి ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ... భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదు... మంచి వాతావరణం అని మొక్కలు నాటడం ప్రతి విద్యార్థి జీవితంలో అలవర్చుకోవాలని విద్యార్థులు ఎన్ సి సి ద్వారా వ్యక్తిత్వ వికాసం




నాయకత్వ లక్షణాలు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధికమించ వచ్చని మానసికంగా, శరీరకంగా బలపడి పోలీస్, ఆర్మీ, సివిల్స్ ఉద్యోగాలపై కూడా ఆసక్తి పెరుగుతుందని ముఖ్యంగా సేవా దృక్పధం పెరిగి సమాజంలో సేవా చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి...

- సింగరేణిలో పెనాల్టీలు రద్దు చేయాలి
- సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి
- కార్మిక సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా ఈనెల 24 నుంచి డిసెంబర్ 10 వరకు జరుగు ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయండి
- PSCWU TUCI రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్

**తొలి అక్షరం/రామగుండం, నవంబర్ 22:** సింగరేణి ప్రభుత్వ రంగ పరిశ్రమలో పనిచేస్తున్న 30 వేలమంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పని కనీస సౌకర్యాలు కల్పించకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు.ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టీయుసిఐ (అనుబంధం) ఆధ్వర్యంలో ఆర్ జీవన్ డివిజన్లోని పవర్ హౌస్ కాలనీకాలనీ సివిక్ జోన్లో గేట్ మీటింగ్ జరిగింది.ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో వేలకోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయన్నారు.ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంపుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు హామీ ఇచ్చి సంవత్సరం కావస్తుందన్నారు. కానీ కార్మికుల జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈకార్మికుల జీతాలు పెంచితే గవర్నమెంట్ బడ్జెట్ సపోర్ట్ అవసరం లేదన్నారు. కేవలం మాట సహాయమే అని గుర్తుచేశారు.



సమానపనికి సమాన వేతనం, లేదా హెచ్పిసి, వేతనం 22 జీవో కి గెజిట్ ఏదో ఒకటి అమలు చేయాలన్నారు.సింగరేణిలో డ్యూటీకి రాకపోతే ఆప్ సెంట్ గా పరిగణించాలి కానీ పెనాల్టీలు వేసి ముక్కు పిండి కార్మికుల జీతాల నుండి కట్ చేస్తున్నారని ఇదిదుర్మార్గపు చర్యఅన్నారు. వెంటనే పెనాల్టీలను రద్దు చేయాలన్నారు.బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు, సీఎంపిఎఫ్ వైద్యం తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలన్నారు. లాభాల్లో వాటా 5 వేలరూపాయలుసోలార్ కార్మికులకుఅందని ద్రాక్ష అయిందన్నారు. ఇంకా సులబ్,నర్సరీ తదితర కొన్ని డిపార్టు మెంటులలో కార్మికులకు ఇవ్వలేదన్నారు.వెంటనే కార్మికులకులాభాల వాట చెల్లించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సింగరేణిలో డిపార్ట్మెంట్ స్థాయి అధికారులకు, ఈనెల 24 నుండి 30 తారీఖు వరకు వినతి పత్రాలు ఇవ్వాలని,1-12-24 నుండి, 5 తారీకు వరకు కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని, ఐదు నుండి 10 వరకు జిఎం పిఓ కార్యాలయం ముందు ధర్నాలు జరిపి వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చామన్నారు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని కోరారు. నాయకులు సాయి, హరి, సంపత్, శేఖర్, కొమరయ్య, లక్ష్మి, మీనా పోచమ్మ, దీక్షకుమారి,స్వరూప, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్22:**ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ సందర్భంగా తొర్రూరు డిపో నందు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిభ కనబరిచిన డ్రైవర్ కండక్టర్లకి ప్రోత్సాహక బహుమతులు అందించడం జరిగింది. మిగతా ఉద్యోగులు కూడా దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని ఈ సందర్భంగా డిఎం కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ విజయ్ కుమార్,ఎఎంఎఫ్ సమద్, ఎస్టిఐ రజిత,డ్రైవర్లు,కండక్టర్లు,గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త స్రవంతి కిషోర్ దంపతులకు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు



**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, నవంబర్ 22:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ పెళ్లి రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. రేవంత్ రెడ్డి కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ దంపతులను ఆశీర్వదించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాలు సమావేశం..

**తొలి అక్షరం/ఓదెల:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడుమంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం బలోపేతం చేయడానికై ఈ రోజు ఓదెల మండలం సమీక్ష సమావేశం జరిగినదిఈ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ ఉద్యమానికి క్షేత్రస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఓదెల మండలంలోని అన్ని గ్రామల నిర్మాణం సంపూర్ణంగా పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగినది. పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్పీ రాములుకు ఘన సన్మానం

**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 22:** మెట్‌పల్లి నూతన డీఎస్పీగా భాద్య తలు స్వీకరించిన అడ్లూరి రాము లును మెట్‌పల్లి వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖు తుబోద్దిన్ పాషా శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాలతో ఘ నంగా సన్మానించారు.

## బాలికలకు సెల్ఫ్ ప్రొటెక్షన్ కరాటే ట్రైనింగ్ క్లాసులు

**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 22:** శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర సర్వశిక్ష అభి యాన్ కింద ప్రవేశపెట్టిన రాణి లక్ష్మి బాయి ఆత్మరక్షణ ప్రశిక్షన్ క్రింద బాలికలకు కరాటే ఆత్మరక్షణ విద్య మూడు నెలల శిక్షణ కాలంలో బా గంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విట్టంపెట్ గ్రామంలో ప్రధానో పాధ్యాయులు భుమాచారీ ఆధ్వ ర్యంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకు లు ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో కరాటే మాస్టర్ విశ్వాంత్ విశ్వ తేజ శిక్షణలో ప్రారంభించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినా కరాటే ఆత్మరక్షణ శిక్షణ బాలికలకు తనను తాను రక్షించుకోవడానికి దోహదపడుతుందని ఇ లాంటి కరాటే ఆత్మరక్షణ లాంటి విద్యార్థినులంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యా యు లు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భు మాచారి ఉపాద్యాయ బృందం జి ల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ కరాటే మాస్టర్లు విశ్వ తేజ విష్వంత్ లు పాల్గొన్నారు.



# మానుకోట రాళ్ల రుచి చూడాలని ఉందా కేటీఆర్...

**• కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్(ఇంచార్జ్) గుగులోతు నవీన్**



**తొలి అక్షరం/కురవి, నవంబర్ 21:** లగచర్ల ఘటన జరిగింది ఎక్కడ మహబూబాబాద్ లో సభను నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందో రకుల్ రావు ముందుగా సమాధానం చెప్పాలి. లగచర్ల ఘటనలో గిరిజనులనే ఎందుకు టార్గెట్ చేసింది టిఆర్ఎస్ పార్టీ. గిరిజనుల భుజాల మీద తుపాకులు పెట్టి రాజకీయం చేస్తాం అంటే గిరిజన సమాజం చూస్తూ ఊరుకోదు బిడ్డ కేటీఆర్. గిరిజనుల మీద చూపిస్తున్న కపట ప్రేమను అతనికి చెంచాగిరి చేసే కొంతమంది గిరిజన నాయకులు తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే ఇదే టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం మార్కెట్ లో గిరిజన రైతులకు ఎందుకు బేడీలు వేసిందో సమాధానం చెప్పాలి? మెడికల్ కాలేజ్ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని టిఆర్ఎస్ పార్టీకి ఎదురు తిరిగిన గిరిజన బిడ్డ రవి నాయక్ హత్య చేసింది ఎవరో మర్చిపోయారా బిడ్డ? ముచ్చర్ల లో ఫార్మా కంపెనీ కోసం 14,000 ఎకరాలు భూములు సేకరించినప్పుడు మీకు గిరిజనులు గుర్తు రాలేదా? నేరెళ్లలో కేటీఆర్ అక్రమంగా ఇసుక తరలి స్తున్నాడు అని ప్రశ్నించిన దళిత బిడ్డలను సంసారానికి పనికి రాకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగిం చింది టిఆర్ఎస్ పార్టీ కాదా? మల్లన్న సాగర్ భూ నిర్వాసితులను రాత్రికి రాత్రే లారీలు పెట్టి ఏడు గ్రామాలను తరలించినప్పుడు మీకు మా బడుగు బలహీన వర్గాల బిడ్డలు కనిపియ్యలేదా కేటీఆర్ . మెడికో విద్యార్థిని గిరిజన బిడ్డ ప్రీతి ఆత్మహత్య కు కారకులుఎవరో ఇంకా గిరిజన సమాజం మర్చి పోయింది అనుకుంటున్నారా. లగచర్ల ఘటనలో అన్ని కులాల వారు ఉన్నారు, కేవలం లంబాడి బిడ్డల తోనే ప్రచారం చేయడంలో మతలాబు ఏమిటో టిఆర్ఎస్ నాయకులు చెప్పాలి. లగచర్ల ఘటన కు ఉసిగొలిపిన సురేష్ రాజు అసలు గిరిజన బిడ్డే కాదు, ఇకనైనా టిఆర్ఎస్ పార్టీ మీ చిల్లర రాజ కీయాలు మానకపోతే తగిన బుద్ధిని గిరిజన సమాజం చెబుతుందని టిఆర్ఎస్ పార్టీకి హెచ్చరిస్తా ఉన్నాం..

# మృతుల కుటుంబాలను పరామర్శించి టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు





**తొలి అక్షరం/ములుగు ,నవంబర్ 22 :** ములుగు జిల్లా లోని పొట్లాపూర్ చింతకుంట జంగాలపల్లి గ్రామాలలో మరణించిన కాడబోయిన అనూష చెంచులక్ష్మి పెండెకట్ల రాజ్ కుమార్ గార్లు మరణించగా వారి యొక్క కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారి యొక్క కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ గారు బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ గారు కాకులమర్రి ప్రదీప్ రావు గారు భూక్య మురళి గారు మహేష్ నాయక్ గారు ఆది రెడ్డి గారు మోహన్ గారు సత్యనారాయణ రావు బుల్లెట్ ఓదల్ చిట్టి బాబు గారు గడ్డమిది భాస్కర్ గారు నేరెళ్ల శంకర్ గారు కవ్వంపల్లి బాబు గారు మాజీ సర్పంచ్ సాంబయ్య గారు కోఠి గారు ఉమా రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి తిట్ల పురాణం కోసమే సభలు నిర్వహిస్తున్నట్టుంది...

**• ఆరు గ్యారెంటీలు, 420 హామీల పై కాంగ్రెస్ సర్కార్ నోరెత్తడం లేదు..**

**• 11 నెలల కాలం గా ఉద్దేర ముచ్చట్ల తో కాంగ్రెస్ సర్కార్ టైంపాస్ పాలన చేస్తుంది • ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్తాం.. • కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతాం... • బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**





**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 22:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవ సభల పేరిట నిర్వహిస్తున్న సభలు పూర్తిగా తిట్ల పురాణాలకు , రాజకీయాలకు వేదికలుగా మారాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గాలలో ఆయా నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశాలు జరిగాయి. ఇట్టి సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని , ఆరుగ్యారెంటీలు, 420 హామీలు, డిక్లరేషన్ ల గురించి నోరెత్తకుండా 11 నెలలకాలంగా కాంగ్రెస్ సర్కార్ టైం పాస్ వలన చేస్తుందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సు ప్రయాణం తప్పితే మహిళలకు ఇస్తామన్న రూ. 2500, వివాహాలు చేసుకున్న మహిళలకు కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం ఏమైందని ఆయన ప్రశ్నించారు. యువతులకు స్కూటీలు, గ్యాస్ సిలెండర్ రూ. 500 , రైతు రుణమాఫీ, రైతు భరోస, 500 బోనస్ , నిరుద్యోగ భృతి ఇలా చెప్పుకుంటూ పోతే అనేక హామీలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మాయమాటలతో మోసపూరిత హామీలతో మోసం చేసిందన్నారు. అందుకే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ మోసాన్ని బట్టబయలు చేయడానికి ప్రజానీకానికి అండగా నిలవడానికి బిజెపి పోరాట బాట పడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిజెపి పోరాటం ఆపదని హెచ్చరించారు. నియోజకవర్గంలోని బీజేపీ శ్రేణులు అందరూ పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు.పార్టీ సంస్థ గత ఎన్నికల పర్వం ప్రారంభమవుతున్న దృశ్య బూత్ స్థాయి ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశాల్లో ఆయా నియోజకవర్గాల అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా, రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు, కిరాణా షాపుల్లో మద్యం విక్రయాలు



**తొలి అక్షరం/కరీంనగర్,నవంబర్ 22:** బెల్ట్ షాపుల దందా గన్నేరువరం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జోరుగా సాగుతోంది. వైన్స్ ల నుండే నేరుగా తరలించడంతో విక్రయాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. క్వార్టర్ కు, బీరుకు ఎమ్మార్పి రేట్ల కన్న అదనంగా 20,రూపాయలు వసూలు చేస్తున్నారు. వీటికి తోడు లూజ్ సేల్స్ ఉంటాయి.ఒక్కో గ్రామంలో 20, నుండి 30,రూపాయల వసూలు చేసి నిర్వహిస్తున్నారు. అంటే దందా మండల వ్యాప్తంగా ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. పలు గ్రామాల్లోని గునుకులకొండాపూర్ , చీమలకుంటపల్లి, జంగపల్లి, హన్మాజిపల్లి, మాదాపూర్, ఖాసీం పేట, మైలారం గ్రామాల్లోని కిరాణా షాపుల్లో, హోటల్లో మరియు కొన్ని గ్రామాల్లో ఇండ్లలో వీటి నిర్వహణ కొనసాగుతోంది. చీప్ లిక్కర్ , కొంత మద్యస్థాయి లిక్కర్ తో పాటు బీర్లు అందుబాటులో ఉంటాయి. అయితే వచ్చే వాల్లు సామాన్యులే అధికం మరియు రోజువారీ కూలీ చేసుకుని వచ్చిన తర్వాత వీరికీ ఎమ్మార్పీ కన్న అధిక రేట్లకు అమ్ముతున్నారు. నిబంధనల ప్రకారం వైన్స్ లోనే లిక్కర్ అమ్మకాలు జరగాల్సిండగా అధిక లాభాల కోసం మద్యం వ్యాపారులే బెల్ట్ షాపులను ప్రోత్సహించడం దానికి సంబంధిత అధికారులు వంత పాడటం గమనార్హం.

# పురాతన ఈద్గాహ్‌ను ఆనుకొని కందకం తవ్విన మున్సిపల్ అధికారులు...





**తొలి అక్షరం/కరీంనగర్, 22:** నగరంలోని పురాతన ఈద్గా ను ఆనుకొని గురువారం రాత్రి మున్సిపల్ అధికారులు, వక్ఫ్ బోర్డు అధికారులకు, ఈద్గాకు సంబంధించిన ముతవల్లిలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అశాస్త్రీయమైన పద్ధతిలో పొడవైన కందకాన్ని తవ్వారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు నాయకులు కలిసి మేయర్ సునీల్ రావు దృష్టికి, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అనాలోచిత వైఖరి పై మండిపడ్డారు. తక్షణమే స్పందించిన మేయర్ సునీల్ రావు, పురాతన ఈద్గా వద్ద కందకం తవ్వే పనులను నిలిపి వేయించారు, శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి క్షేత్రస్థాయిలో పర్యటించి ఈద్గా వద్ద మున్సిపల్ అధికారులు తవ్విన కందకాన్ని పరిశీలించారు. పునాది రాళ్లు బయటపడేట్లు, నిర్లక్ష్యమైన పద్ధతిలో పొడువైన కందకం తవ్వడంతో ఈద్గా గోడ కూలిపోయే స్థితికి చేరుకుందని, ఇది ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఈ సమస్య ఉత్పన్నమైందని, మున్సిపల్ కమిషనర్ దృష్టికి, ఎంఐఎం పార్టీ నాయకులు కార్పొరేటర్లు తీసుకెళ్లగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ కందకాన్ని మూసివేయాలని అధికారులకు సూచించారు. ఈద్గాకు నష్టం జరిగినచో మరమ్మతులు చేపిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ జాయింట్ సెక్రెటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కార్పొరేటర్లు అఖీల్ ఫెరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీ బాబా, అజర్ దబీర్, మహమ్మద్ సమీ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ టీజిఎస్ ఆర్టీసీ బస్సు డిపోలో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం

**• డిపో మేనేజర్ చేతుల మీదుగా బహుమతులు అందజేత**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ)22:** తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ రీజినల్లో గల తొర్రూర్ టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపోకు ఘనమైన పేరును సంపాదించుకుంది.డిపోలో విధులు నిర్వహించే డ్రైవర్లు, కండక్టర్లు సిబ్బందికి అన్ని విధాలుగా స హకరిస్తున్నపై అధికారులతో పాటు డిపో మేనేజర్ పద్మావతి కూడా వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ ఉన్నది.డిపోలో విధులు నిర్వహించే డ్రైవర్,కండక్టర్లు కూడా ఎంతో ప్రతిభ కనబరుస్తూ వారి విధులలో విరామం లేకుండా ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. అన్ని విధాలుగా వారి కృషి ఉన్నది. తొర్రూర్ టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో అంటేనే ప్రయాణికుల్లో కూడా సమయానికి బస్సులు నడుపుతారని ఆలోచన కలిగి ఉన్నారు. ప్రయాణికులకు అనుకూలంగా ఎప్పటికప్పుడు డిపో మేనేజర్ సలహాలు సూచనలు ఇస్తూ ప్రయాణికుల ఇబ్బందులను గమనిస్తూ డ్రైవర్ కండక్టర్లకు సహకరించడమే జరుగుతుంది. దీనికి తోడుగా డ్రైవర్, కండక్టర్ ని కూడా వారి ప్రతిభను చూపించడంతో శుక్రవారం బస్ డిపోలో అభినందన సభను ఏర్పాటు చేసి ప్రోత్సాహక బహుమతులు అందించారు డి ఎం.ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు వారి ప్రతిభ కనబరుస్తూ అందరూ ప్రోత్సాహ బహుమతులు అందుకోవాలని కోరారు. అందరూ సమిష్టి కృషితోనే విధులు నిర్వహించటంతో ఈ డిపోకు ఇంత మంచి పేరు వచ్చిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ విజయ్ కుమార్,ఏ ఎమ్ ఎఫ్ సమ్మద్, ఎస్ టి ఐ రజిత,డ్రైవర్,కండక్టర్లు,మెకానికులు పాల్గొన్నారు. మెకానిక్ లకూడా ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన వినయ్ భాస్కర్



**తొలి అక్షరం/హనుమకొండ,నవంబర్ 22 :** రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను తన జన్మదినం సందర్భంగా మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తన కుటుంబ సమేతంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

# SGF రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ వీణవంక విద్యార్థులు...




**తొలి అక్షరం/వీణవంక, నవంబర్ 22 :** నవంబర్ 23, 24 లలో సికింద్రాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి SGF,అండర్ 17 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ZPHS, వీణవంక విద్యార్థులు అండర్ 17 విభాగము ఎస్. ఇందు (4-49),ఆర్.హరిత (4-61) బాలికల విభాగంలో 10th క్లాస్, జీ. వికాస్(4-58) 9వ తరగతి, బాలుర విభాగంలో పాల్గొంటున్నారు. వీరు ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ప్రథమ స్థాయి పంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల (PD) పోతన శ్రీనివాస్ తెలిపినారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్‌రెడ్డి,ఉపాధ్యాయబృందం అభినందనలు తెలియ జేసినారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, పిల్లల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం..



**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 22:** కరీంనగర్ పట్టణంలోని కిసాన్ నగర్ లో గల అంగన్వాడీ కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి శుక్రవారం ఉంటుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల పై తగు సూచనలు చేస్తామని చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారిణి సబిత తెలియజేశారు.

# పరకాల ఎస్‌హెచ్‌ఓలో సెఫ్టి, సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం

**తొలి అక్షరం/పరకాల, నవంబర్ 22:** పరకాల పట్టణంలో ఉన్న బ్యాంకర్స్, గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్లకు మీటింగ్ నిర్వహించి పరకాల ఏసిపి కిషోర్ కుమార్ బ్యాంకర్స్, గోల్డ్ ఫైనాన్స్ కంపెనీల మేనేజర్లకు, సెఫ్టి, సెక్యూరిటీ కి సంబంధించి సూచనలు పలు సూచనలు చేశారు. ప్రతి కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి కార్యాలయాల్లో సూచన బోర్డులు ఏర్పాటు చేయాలని, వీలైనంతవరకు ప్రజలకు వేగంగా సేవలందించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతికుమార్, ఎస్ఐలు రమేష్, శివకృష్ణ పాల్గొన్నారు.

